
GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్



## సరస్వతీ నది పుష్కరాలు ప్రారంభం

**టిమీడియా, మే16, కాళేశ్వరం :**లో సరస్వతీ నది పుష్కరాలు గురువారం ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున మాధవానంద సరస్వతీ పుష్కరాలను ప్రారంభించారు. అంతకు ముందు కాళేశ్వరాలయం నుంచి మంగళ వాయిద్యాలతో త్రివేణి సంగమం వద్దకు చేరుకొని గణపతి పూజతో క్రతువును ప్రారంభించారు. నదిలో నీటికి పంచ కలశాలలో ఆవాహన పూజ చేశారు. నదీమాతకు చీర, సారెతో ఒడి బియ్యం, పూలు, పండ్లు సమర్పించారు. తర్వాత భక్తులందరూ పుష్కర సంకల్ప స్నానం చేశారు. త్రివేణి సంగమం వద్ద మంత్రి శ్రీధర్‌బాబు పుష్కర స్నానం చేసి.. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. పుష్కరాలు ఈ నెల 26 వరకు కొనసాగనుండగా.. తెలంగాణ ఏర్పాటు తర్వాత తొలిసారిగా సరస్వతీ పుష్కరాలు నిర్వహిస్తున్నారు. పుష్కరాలకు రోజుకు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు వస్తారని అంచనా.

సంపుటి : 7 | సంచిక : 308 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 16.05.2025 | పేజీలు : 3

## రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు

# ఎలా నిర్దేశిస్తాయి?



### సుప్రీంకోర్టుకు ముర్ము 14 ప్రశ్నలు

### సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**టిమీడియా, మే16, ఢిల్లీ :** బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన సంచలన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పందించారు. గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికి గడువు విధించగా రాజ్యాంగంలో అలాంటి నిబంధన లేకపోవడంతో తీర్పు ఎలా ఇచ్చిందని సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు 14 ప్రశ్నలు అడిగారు.

#### రాష్ట్రపతి అడిగిన ప్రశ్నలు

రాష్ట్రపతితోపాటు గవర్నర్‌కు అసలు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి?ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేస్తుంది?అత్యున్నత న్యాయస్థాన ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు దుర్వినియోగం చేస్తున్నాయా?రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందు ఉన్న రాజ్యాంగపరమైన ఎంపికలు ఏమిటి?ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా?ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా?ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలపై న్యాయ పరిశీలనపై ఆర్టికల్ 361 సంపూర్ణ నిషేధాన్ని విధిస్తుందా?ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా?

ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు విధానపరమైన అవసరాలను నిర్ణయించవచ్చా?గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా?ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందే గవర్నర్, రాష్ట్రపతి తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధంగా ఉంటాయా?ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా?ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా?సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసులో గణనీయమైన రాజ్యాంగ వివరణ ఉందో లేదో నిర్ణయించి, ఆర్టికల్ 145(3) కింద ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు సూచించగలరా ఈ మొత్తం 14 ప్రశ్నలను రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంధించారు. వాటిపై తమ అభిప్రాయాలను కూడా తెలియజేయాలని సుప్రీంకోర్టును అడిగినట్లు సమాచారం. దీంతో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

#### అసలేం జరిగిందంటే?

తమిళనాడు శాసనసభ ఆమోదం తెలిపిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్? ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవడం సరికాదని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. 415 పేజీల తీర్పును వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో లేకుంటే తిప్పి పంపించడమో చేయాలని వ్యాఖ్యానించింది.బిల్లులను వెనక్కి తిప్పి పంపితే ఎందుకు ఎలా చేశారనే కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాదు గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ముర్ము సుప్రీంను ప్రశ్నించారు.

## పోలీస్ శాఖలో...

# లంచావతారులు

- ఏసీబీ కేసుల్లో వారే టాప్
- కావాల్సిన ప్రాంతాల్లో పోస్టింగ్‌లు



**టీ మీడియా,మే 15,హైద్రాబాద్ బ్యూరో :** పోలీస్ శాఖలో పలువురు లంచగొండి సిబ్బంది తయారవుతున్నారు. అధికారుల చేతి వాటం ఆ శాఖ ఉన్నతాధికారులను అయోమయంలో పడేస్తోంది. కొంతమంది చేస్తున్న తప్పులకు, ఇతర అధికారులు తలదించుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇటీవల కాలంలో తరచూ కొందరు కానిస్టేబుళ్ల నుంచి డీఎస్పీ స్థాయి వరకు లంచాలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కుతున్నారు.

#### లంచాల మత్తులో పోలీసులు

బాధితులకు అండగా నిలిచి, వారి సమస్యలు తీర్చే వారే ఇలా చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార భావంతో పని చేయాల్సిన పోలీసులు లంచాల మత్తులో జోగుతున్నారు. కొందరు కానిస్టేబుళ్ల నుంచి డీఎస్పీ స్థాయి అధికారుల వరకు బాధితుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారు. బాధితులతో ముక్కు పిండి మరీ లంచాలు వసూలు చేస్తూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్నారు.

#### రూ.5 వేల నుంచి రూ.25 లక్షలు?

ఈ సంవత్సరం అనిశా అధికారులు నమోదు చేసిన 70 కేసుల్లో 14 పోలీస్ శాఖవే కావడం విశేషం. ఆయా కేసులో కలిపి మొత్తం 19 మంది పోలీసులు అరెస్టయ్యారు. వారిలో హోంగార్డు నుంచి డీఎస్పీ స్థాయి అధికారి వరకు ఉండటం కలకలం రేపుతోంది. రూ.5 వేల నుంచి రూ.25 లక్షల వరకు లంచం డిమాండ్? చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు.

#### కావాల్సిన ప్రాంతాల్లో పోస్టింగ్‌ల కోసం పోటీ

కొందరు పోలీసులు కావాల్సిన ప్రాంతాల్లో పోస్టింగ్?ల కోసం పోటీ పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే దీనికోసం గతంలో రాజకీయ నేతలు సిఫార్సు లేఖలు అందజేసేవారు. పోస్టింగుల కోసం ఎంత ఖర్చు పెట్టయినా సరే ఆ పోస్టింగ్? సాధించేవారని విమర్శలు ఉన్నాయి. ఆ తర్వాత కోరుకున్న చోట అధికారం వచ్చాక లంచాల బాట పడుతున్నారని తెలుస్తోంది.

#### ఇటీవల ఏసీబీకి దొరికిపోయిన పోలీసులు

ఇటీవల కాలంలో పలువురు పోలీసులు లంచాలు పుచ్చుకుంటూ ఏసీబీకి దొరికిపోతున్నారు. స్కానింగ్ కేంద్రంపై నమోదయిన కేసులో అరెస్టు చేయకుండా నోటీసు తో సరిపెట్టేందుకు సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, సీఐ వీరరాఘవులు రూ.25 లక్షలు డిమాండ్ చేసి రూ.16 లక్షలు తీసుకుంటూ దొరికిపోవడం పోలీసు శాఖలో దుమారం రేపింది. మిర్‌దొడ్డి ఠాణాలో పని చేసే హోంగార్డు సంతోశ్? కుమార్ రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వాహనాన్ని వదిలేసేందుకు రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ఎస్సై శంకర్ ఓ కేసులో నిందితుడికి నోటీసు ఇవ్వడంతో సరిపెట్టేందుకు రూ.5 వేలు లంచం స్వీకరిస్తూ అనిశాకు పట్టుబడ్డారు.పోలీసులు పట్టుకున్న మట్టి లారీని వదిలేసేందుకు భద్రాచలం సీఐ రమేష్, కానిస్టేబుల్ రామారావు రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయారు.కేసు దర్యాప్తు పూర్తయిన తర్వాత న్యాయస్థానంలో దాఖలు చేసే అభియోగ పత్రంలో అభియోగాల తీవ్రత తగ్గించేందుకు రూ.40 వేలు లంచం తీసుకుంటూ మక్తల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, కానిస్టేబుల్‌లు శివ, రమేష్ ఏసీబీకి పట్టుబడ్డారు.

## సుప్రీం తీర్పును తారుమారు చేసేలా...

# ముర్ము ప్రశ్నలు

- తమిళనాడు సీఎం స్టాలిన్ మండిపాటు



**టీ మీడియా,మే 15, చెన్నై :** తమిళనాడు గవర్నర్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం వివాదంలో కొన్ని నెలల క్రితం సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా బిల్లుల విషయంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికి సర్వోన్నత న్యాయస్థానం గడువు విధించింది. దీంతో తాజాగా ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించారు. గడువు ఎలా విధిస్తారని ప్రశ్నించగా, ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి సోషల్ మీడియాలో స్పందించారు.

#### బీజేపీ ఆదేశానుసారమే

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రశ్నలపై స్టాలిన్ విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు ఇప్పటికే వెలువరించిన తీర్పును తారుమారు చేసేలా ఉన్న రాష్ట్రపతి ప్రశ్నలకు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ చెప్పినట్లు వ్యవహరించారనే వాస్తవాన్ని ఈ ప్రయత్నం స్పష్టంగా వెల్లడిస్తుందని అన్నారు.

#### సుప్రీం అధికారాలకే ఇది సవాలు

సుప్రీంకోర్టు తీర్పును ముర్ము ప్రశ్నించడం ప్రజాస్వామ్యపరంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నమని స్టాలిన్ ఆరోపించారు. సుప్రీంకోర్టు అధికారాన్ని ఇది సవాలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా పనిచేసే గవర్నర్ల నియంత్రణలో ఉంచడం ద్వారా బలహీనపరిచే తీవ్ర ప్రయత్నం తప్ప మరొకటి కాదని వ్యాఖ్యానించారు.

#### అభ్యంతరం ఎందుకు?

రాష్ట్ర శాసనసభ ఆమెదించిన బిల్లులపై గవర్నర్లు చర్య తీసుకోవడానికి సమయ పరిమితులను నిర్ణయించడంపై లేవనెత్తిన అభ్యంతరాలను స్టాలిన్ ప్రశ్నించారు. గవర్నర్లు వ్యవహరించడానికి సమయ పరిమితులను నిర్ణయించడానికి అభ్యంతరం ఎందుకు ఉండాలి? బిల్లు ఆమోదంలో నిరవధిక జాప్యాలను అనుమతించడం ద్వారా బీజేపీ తన గవర్నర్ల అడ్డంకిని చట్టబద్ధం చేయాలని చూస్తుందా? కేంద్ర ప్రభుత్వం బీజేపీయేతర రాష్ట్ర శాసనసభలను స్తంభింపజేయాలని అనుకుంటుందా?" అంటూ క్వశ్చన్ చేశారు.బీజేపీయేతర రాష్ట్ర, పార్టీ నాయకులు చట్టపరమైన పోరాటంలో పాల్గొనాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. "మన దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. రాష్ట్ర శాసనసభలను నిర్వీర్యం చేయాలనే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ దుష్ట ఉద్దేశాన్ని ముర్ము ప్రశ్నలు వెల్లడిస్తున్నాయి. అందువల్ల ఇది రాష్ట్ర స్వయంప్రతిపత్తికి ముప్పును కలిగిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని రక్షించడానికి చట్టపరమైన పోరాటంలో చేరాలని అన్ని బీజేపీయేతర రాష్ట్రాలు, పార్టీ నాయకులను కోరుతున్నాను. మన శక్తి మేరకు పోరాడుదాం. తమిళనాడు పోరాడుతుంది. తమిళనాడు గెలుస్తుంది!" అంటూ పోస్ట్ చేశారు స్టాలిన్.

# త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు

- ఆచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు





**టిమీడియా, మే16, కాళేశ్వరం:** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే త్రివేణి సంగమం వద్ద ఈ పుష్కర వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుష్కరాల్లో పాల్గొన్నారు.గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్ఠించిన 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 86 గదుల నూతన వసతి సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించడంతో సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కర కాలం ఆరంభమైనప్పటికీ, కాళేశ్వరం ఆలయ అర్చకుల సూచన మేరకు గురువారం సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడం మొదలుపెట్టారు. గురువారం వేకువజామున 5.44 గంటలకు శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద సరస్వతి సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పుష్కరాలు ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగుతాయి. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం 6.45 గంటల నుంచి 7.35 గంటల వరకు సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాల హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో పాటు వివిధ కళా, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. భక్తుల వసతి కోసం రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలిక టెంట్ సిటీని కూడా నిర్మించారు.పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో భక్తులకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, స్నానఘట్టాల నిర్మాణం, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ వంటి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. పుష్కరాల సమయంలో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది భక్తులు వస్తారని దేవాదాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## మంత్రి విజయ్ షాను మందలించిన సుప్రీంకోర్టు



**టి మీడియా, మే16,న్యూఢిల్లీ :** ఇండియన్ ఆర్మీకి చెందిన మహిళా అధికారి కల్నల్ సోఫియా ఖురేషిని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై మధ్యప్రదేశ్ మంత్రి విజరుషాను సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. మంత్రి వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కావని, అనుచితమైనవని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ గురువారం పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ప్రసంగించే సమయంలో సంయమనం పాటించాలని ఆదేశించారు. ఎలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారో మీకు తెలుస్తుందా అని మంత్రిని ప్రశ్నించారు. సంయమనం పాటించాలని, తక్షణమే హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని సిజెఐ తీవ్రంగా మండిపడ్డారు. అరెస్టు నుండి ముందస్తు రక్షణ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

## 19 ప్రాజెక్టులకు ఎస్ఐపిబి ఆమోదం



**టి మీడియా, మే16,అమరావతి :** ఎపిలో 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన 6 వ ఎస్ఐపిబి సమావేశం ముగిసింది. 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ముందుకొచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి%% ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకోవడానికి డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, గదుల కొరత ఉండటంతో ముఖ్యమంత్రి.. పెద్దఎత్తున హోటల్ రూములు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల గదులు అందుబాటులోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని సిఎం వెల్లడించారు.

## హోండా కంపార్ట్
# నకిలి విడిభాగాలు,ఆయిల్ పట్టి వేత

### -కేసు నమోదు, ఒకరి అరెస్ట్





**టీ మీడియా,మే 15,హైద్రాబాద్:** ట్రేడ్ మార్క్,కాపీరైట్ చట్టం ఉల్లాంఘన చేయడం ద్వారా "హెూండా కంపార్ట్"కంపెనీ కి చెందిన నకిలీ స్పెయిర్ పార్ట్స్,ఆయిల్ తయారు,అమ్మకం చేస్తున్న వ్యక్తిని హైద్రాబాద్ చిలకల గూడా పోలీస్ లు అరెస్ట్ చేశారు.పోలీస్ తెలిపిన వివరాలు ప్రకారం...గడ్డి భరత్ కుమార్,నుండి ఒక పిటిషన్ను స్వీకరించారు. ఫిక్ ఆఫీసర్ స్పీడ్ సెర్చ్, సెక్యూరిటీ నెట్వర్క్ ప్రవైట్ లిమిటెడ్ )వి. హెచ్.ఎస్.స్కూల్ దగ్గర హెూండా కంపార్ట్ ద్వారా థెండా దర్యాప్తు ద్వారా అన్ని ఎసిలకు అధికారం పొందాడని , హెూండా యొక్క ట్రేడ్మార్క్ ,కాపీరైట్లను ఉల్లంఘించే పార్టీలపై చట్టపరమైన చర్య తీసుకోవడానికి తనకు అధికారం ఇచ్చిందని పేర్కొన్నాడు. హెూండా మోన్ సైకిల్ మరియు స్కూటర్ లోడియా ప్రైవేట్ లాడ్ రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి ఉంది, మిస్ స్పీడ్ సెర్చ్, సీక్రెటీ నెట్వర్క్అధికారిగా నియమించి, దర్యాప్తు జరపాలని కోరుతూ ఉంది. నకిలీ పాన్లు- క్రిమినల్ రైడ్ యాక్షన్కు సంబంధించిన రీగుండ్ మ్యాటర్ 06-05.2025న చిలకల గూడా పోలీస్ స్టేషన్ పరిధిలో వార్షికంగా నిర్వహించిన మార్కెట్ సర్వేలో, రాట్ప్లుడ్ శాంటన్ నారాయణ ద్వారా సరఫరాదారుగా గుర్తించబడింది. ఇద్దరు వ్యక్తులు ఇంజిన్ ఆయిల్ అమ్మకాలు (షాప్ పేరు:తుల్జా భవాని ఎంటర్ప్రైజెస్, 11-4-30/1/3 కిన్ బాషి, చిల్లాస్, 5-184, చా మల్కాజ్గిరి, మేడ్చల్,హెూండా యొక్క ద్విచక్ర వాహనాల స్పేర్ విడిభాగాలను అక్రమంగా సేకరించడం ,వెల్లింగ్ చేయడంలో నిశ్చితార్థం చేసుకున్నాడు మరియు తరువాత పైన పేర్కొన్న కంపెనీ యొక్క ట్రేడ్మార్క్ మరియు కాపీ హక్కును ఉల్లంఘించాడు .పై ఫిర్యాదులోని విషయాల ప్రకారం 1. ఆర్. అసల్రెప్. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ Cr Not 219/2005 Us 31841, 3400 ,హెచ్ ఎన్ఎస్ కాపీ రైట్ యాక్ట్ సెక్షన్ 63లో కేసు నమోదు చేశారు మరియు దర్యాప్తును శ్రీ రాకేష్ సెయింట్ షీ అనలీప్, బోపెక్టర్ ఆఫ్ పోలీస్, చికల్గడకు అప్పగించారు.

# ఒకేసారి మూడు అగ్ని ప్రమాదాలు

### -ఇద్దరు చిన్నారులు సహా 9 మంది సేఫ్



**టీ మీడియా,మే 15, హైద్రాబాద్ :** అఫ్జల్గంజ్ పోలీస్టేషన్ పరిధిలోని సిద్ది అంబర్ బజార్?లో ఉన్న ఓ భవనంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లక్ష్మి అనే మహిళకు చెందిన మూడంస్థుల భవనంలో మంటలు వ్యాపించాయి. ఉదయం 7 గంటల సమయంలో మొదటి అంతస్థులో ప్రారంభమైన మంటలు, క్రమంగా రెండు, మూడు అంతస్థులకు వ్యాపించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, లోపల చిక్కుకున్న ఇద్దరు చిన్నారులు సహా 9 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు .యజమాని మొదటి అంతస్థులో డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసుల గోదాం ఏర్పాటు చేశాడు. రెండో అంతస్థులో యజమానులు, మూడో అంతస్థులో మరో కుటుంబం అద్దెకు ఉంటుంది. ఉదయం మంటలను గమనించి వెంటనే కొందరు బయటకు రాగా, మిగిలిన 9 మందిని అగ్నిమాపక సిబ్బంది మాస్కులు ధరించి, లోపలికి వెళ్లి స్కై లిఫ్ట్ సాయంతో బయటకు తీసుకొచ్చారు. మొత్తం 6 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. దీనితో పాటు జీహెచ్ఎంసీ వాటర్ ట్యాంకర్లతో నీటిని ఫైర్ ఇంజిన్లలో నింపి, మంటలపై చల్లారు. మంటల ధాటికి లోపల ఉన్న కెమికల్ డబ్బాలు పేలాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. పొగ కారణంగా స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు.మంటలు ఆర్పేందుకు రోబో యంత్రం : మంటలను ఆర్పేందుకు రోబో యంత్రాన్ని కూడా రంగంలోకి దింపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనపై అఫ్జల్?గంజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. నివాసం ఉంటున్న వారు తమ సర్వస్వం కోల్పోయామని కన్నీరు పెట్టుకున్నారు. ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ పరిశీలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రైవేటు బస్సులో మంటలు - పూర్తిగా దగ్ధం : మేడ్చల్? ఐటీఐ వద్ద ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. బండమైలారం నుంచి కొంపల్లికి వెళ్తుండగా బస్సులో మంటలు సంభవించాయి. వెంటనే అప్రమత్తమైన బస్సు డ్రైవర్? బస్సును పక్కను ఆపేశారు. భారీగా మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



## సింహాద్రి అప్పన్నకు భారీ ఆదాయం

### - 21 రోజులకు 2 కోట్లకు పైగా కానుకలు

**టీ మీడియా,మే 15, సింహాచలం :** ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం నరసింహస్వామి ఆలయంలో చందనయాత్ర సందర్భంగా భక్తుల నుంచి భారీగా ఆదాయం వచ్చింది. చందన యాత్ర సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో రికార్డు స్థాయిలో ఆదాయం లభించింది. 21 రోజులకు కలిపి మొత్తం రెండు కోట్లు అరవై ఒక్క లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.అంచనాలకు మించి హుండీ ఆదాయం: విశాఖ సింహాచలం సింహాద్రి అప్పన్నకు రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరింది. సింహాద్రి అప్పన్న ఆలయంలో హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 21 రోజులకు 2 కోట్ల అరవై ఒక్క లక్ష రూపాయలు వచ్చిందని అధికారులు తెలియజేశారు. బంగారం 168 గ్రాములు , వెండి 17 కేజీలు స్వామివారికి భక్తులు సమర్పించారు.చందన యాత్ర సందర్భంగా భక్తుల రాక పెరగడం స్వామికి ఈ స్థాయిలో ఈ ఆదాయం వచ్చింది. వేసవి సెలవులు కావడంతో భక్తుల రాక మరింత పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా స్వామి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులు రాకను దృష్టిలో పెట్టుకుని వేసవి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి అవసరమైన తాగునీటి వసతులను కల్పిస్తున్నారు.



## సుశిక్షితులైన వైద్యులుగా తయారు కావాలి

### -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**టిమీడియా, మే16, నారాయణపేట :** వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనదని, వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావుఅన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గురువారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు.కళాశాల వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులతో సీఎస్ ఇంట్రాక్ట్ అవుతూ కళాశాలలో చదువు కోవడం ఎలా అనిపిస్తుందని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, పాలమూరు జిల్లాలో 1996 లో పని చేశానని తెలిపారు. పాలమూరు జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన నారాయణపేట జిల్లా సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. మెడికల్ కళాశాలలో అన్ని వసతి సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు చదువుకుని తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని సూచించారు.కళాశాల నుంచి సుశిక్షితులైన వైద్యులుగా తయారై ప్రజలకు మెరుగైన వైద్య సేవలుఅందించాలని తెలిపారు. మెరుగైన సేవలు అందించినప్పుడే వృత్తి కి న్యాయం చేసిన వాళ్లం అవుతాం అన్నారు. కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహణ, ఇతర వసతి సౌకర్యాల గురించి చర్చించారు. ప్రభుత్వం హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, నారాయణ పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోని మిగతా కళాశాలలకు ఒక మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, టిజీ ఎం ఎస్ ఐ డి సి సీ. ఈ దేవేందర్, ఈ ఈ రవీందర్, డీ. ఈ. కృష్ణమూర్తి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.మెడికల్ కళాశాల సందర్శన అనంతరం సింగారం మలుపు దారి వద్ద జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను పరిశీలించారు.



## ధర్మశాల కమిటీ చైర్మన్ గా మంచికంటి కృష్ణమూర్తి

**టి మీడియా, మే16,భువనగిరి:** భువనగిరి పట్టణంలోని మహాలక్ష్మి ధర్మశాల కమిటీని ఇండోమెంట్ ఎస్ ఐ ఎం. లక్ష్మి మంచూకంటి కృష్ణ మూర్తితో ప్రమాణ స్వీకరం చేయించారు. ఈ సందర్భంగా వారు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కమిటీ సభ్యులుగా బేలీదే ఆనంద్, జాలూరు కృష్ణ మూర్తి, కుకడపు సంతోష్ కుమార్, రంగా పద్మావతి లను ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మ శాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు పొత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్. కృష్ణ యాదవ్, కైరం కొండ వెంకటేష్, పడిగేలా ప్రదీప్, కొత్త నర్సింహా స్వామి, డి. నర్సింగ్ రావు, రచ్చమల్ల రమేష్,బాలేశ్వర్,గోవర్ధన చారి పాల్గొన్నారు.

## వాడివేడిగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

- సమస్యలను ప్రస్తావించిన జడ్పీటీసీలు



**టీ మీడియా,మే 15,కడప :** వైఎస్సార్ కడప జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. జడ్పీ ఛైర్మన్ రామగోవిందరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఇతర శాఖల అధికారులు, జడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు. టీడీపీ నుంచి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్?రెడ్డి హాజరుకాగా వైఎస్సార్సీపీ నుంచి బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధ , ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీలు మండలాల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా తాగునీటి సమస్య, కరువు, విద్యా వైద్యం అంశాలపైన చక్రాయపేట, వేంపల్లి మండలాలకు చెందిన జడ్పీటీసీలు మాట్లాడారు. ఇరిగేషన్ అధికారులు నిజాయితీగా పని చేయాలని ఎమ్మెల్యే వరదారాజులురెడ్డి పేర్కొన్నారు. కానీ చాలామంది నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. మైలవరం మండలంలో కాలువను ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు.మరోవైపు వేంపల్లి మేజర్ పంచాయతీ అవినీతికి నిలయంగా మారిందని దాన్ని ప్రక్షాళన చేయడానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే కొన్ని ప్రధాన సమస్యలపైన వైఎస్సార్సీపీ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి దీటుగా సమాధానమిచ్చారు.

## దొంగే దొంగ దొంగ అన్నట్టు మాజీ మంత్రి వ్యవహారం

- అన్నదాతల అవస్థలకు కారణం బీఆర్ఎస్
- మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,




**వనపర్తి మే 15, వనపర్తి బ్యూరో :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పెబ్బేరు మండల మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ర సత్య శీలా రెడ్డివెంకట్రాములు, శ్రీరంగాపురం మండల శ్రీహరి రాజు, రవికిరణ్, రవినాయక్, యుగంధర్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు.ధాన్యం కొనుగోళ్లపై మాజీ మంత్రి మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని గత పదేళ్లుగా ఇష్టానుసారంగా వ్యవహరించి 150 రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో చేర్చిన ఘనత మాజీ మంత్రిదేనని వారు పేర్కొన్నారు.జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన పనులు ఎంతో చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు .300 లారీలతో నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల సేకరణ జరుగుతుందన్నారు.200ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన వనపర్తి మార్కెట్ యార్డులో వర్షపు నీరు నిలవడానికి కారకులు ఎవరు కమిషన్లు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా పనులు చేసిన మీరు నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదం.

## హజ్ యాత్రకు సయ్యద్ అబ్రార్


- సన్మానం చేసిన ఖాదర్ పాష



**టీ మీడియా, మే 15, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు అయినటువంటి సయ్యద్ అబ్రార్ మక్కా హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లిన తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు య0ఏ.ఖాదర్ పాష పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం ధర్మంలో జీవితంలో ఒక్కసారి అయినా మక్కయాత్ర కు పోవాలని అన్నారు. ఎప్పుడైనా హజ్ యాత్ర చేస్తే పుణ్యక్షేత్రముగా భావిస్తూ ఉమ్రా కూడా చేయవచ్చు. ముస్లిం సోదరులు ఎప్పుడైనా కూడా ఉమ్రా చేయవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరం హజ్ యాత్రకు వెళ్లే వారికి వారిని శాలువా, పూలమాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ మక్కా హజ్ యాత్ర క్షేమంగా సాగాలని మీ ఆధ్యాత్మిక ప్రయాణం సాఫల్యవంతం కావాలని ఆకాంక్షిస్తున్నానని ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేకంగా ప్రజల కొరకు ప్రత్యేక ప్రార్థనలు దువా చేయాలని అల్లా దయ అందరి పై ఉండాలని దేవుని ప్రార్థిస్తూ దువ్వ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో య0ఏ ఖాదర్ పాషచాంద్ పాషా, జి.ఎం గౌస్, రిటైర్డ్ హెడ్మాస్టర్. య0డి అబ్బాస్ అలీ, మహిబూబ్, సయ్యద్ అక్తర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు

- చివరకు అందరినీ మోసం చేశారు




**టీ మీడియా,మే 15, హైద్రాబాద్ :** నిరుద్యోగులకు బంపర్ ఆఫర్ అన్నారు.. ట్రైనింగ్ ఇచ్చి సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇస్తామని నమ్మించారు.. లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. పోస్టింగ్ అంటూ చెప్పారు.. వర్క్ ఫ్రం హెూమ్ అన్నారు.. చివరకు అందరినీ మోసం చేశారు.. హైదరాబాద్లో మరో కంపెనీ నిరుద్యోగులను సాఫ్ట్గా మోసం చేసింది.. ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేసి బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు..వివరాల ప్రకారం.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో సాఫ్ట్వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. ప్యూరోపాల్ క్రియేషన్- ఐటీ సొల్యూ షన్స్ కంపెనీ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసాలకు పాల్పడింది. నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి ఆపై ఉద్యోగాలు ఇస్తామంటూ వలవేసింది కంపెనీ. బాధితుల నుండి విడతల వారీగా ఒక్కొక్కరి నుంచి 2 నుండి రెండున్నర లక్షల రూపాయల వరకూ వసూలు చేశారు నిర్వాహకులు.. వీరి మాటలు నమ్మి దాదాపు 200 మంది యువకులు డబ్బులు కట్టి కంపెనీలో చేరారు.అయితే.. కొంతమందికి వర్క్ ఫ్రమ్ హెూమ్ అంటూ నమ్మించింది కంపెనీ యజమాన్యం.. చివరకు ట్రైనింగ్ ముగించిన తర్వాత కూడా ఎటువంటి ఉద్యోగం ఇవ్వకుండా కాలం గడుపుతూ వచ్చింది యాజమాన్యం.. దీంతో అనుమానం వచ్చిన అభ్యర్థులు గచ్చిబౌలి వచ్చి చూడగా అక్కడ ఎలాంటి ఆఫీసు కనిపించలేదు. దీంతో మోసపోయామని తెలుసుకున్న బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కంపెనీ బోర్డు తిప్పేయడంతో రోడ్డున పడ్డామని.. చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరారు.ఈ ఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాదాపు 200 మంది మోసపోయినట్లు పోలీసులు తెలిపారు.




## గాంధీనగర్లో చట్టాలపై అవగాహన

**టీ మీడియా,మే15,రామగుండం క్రైమ్:** రామగుండం కమిషనరేట్ పరిధిలోని గాంధీనగర్లో షీటీం సభ్యులు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళలకు రక్షణ కల్పించే నిబంధనలు, హక్కుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ పనిచేస్తోందన్నారు అత్యవసర సమయాల్లో డయల్ 100ను సంప్రదించాలన్నారు.



## అభిమాన నేతకు ఆత్మీయ ఆహ్వానం

**టీ మీడియా, మే 15, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



**టీ మీడియా, మే 15, మేడ్చల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 22,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్, ఐ మధ్, ఎం. డీ అజీమ్, ఎం. డీ ఇమ్రన్, ఆసిఫ్ ఖాన్ , శారీఫ్, జఫ్ఫార్, మహేందర్, ఎం. డి ఆసిఫ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## నక్కి నక్కిచూసిన ఉగ్రవాదులు...

### -ఎన్కౌంటర్లో ముగ్గురు హతం

**టీ మీడియా,మే 15, అవంతిపొరా:** జమ్ముకశ్మీర్లోని అవంతిపొరాలో ఎన్కౌంటర్ జరిగింది. భద్రతా దళాలలకు, ఉగ్రవాదులకు జరిగిన ఎదరు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్ము కశ్మీర్లోని పహల్గామ్లో నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భద్రతా దళాలు వేట కొనసాగిస్తున్నాయి. అవంతిపొరాలో గురువారం ఉదయం భద్రతా దళాలకు.. టెర్రరిస్టులకు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు టెర్రరిస్టులు హతమైనట్టు పోలీసులు వెల్లడించారు. అంతకు ముందు టెర్రరిస్టులు నక్కి నక్కి దాక్కున్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.దక్షిణ కశ్మీర్లోని పుల్వామా ఉపజిల్లా అవంతిపొరాలోని ట్రాల్ పరిధిలో నాదర్ గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రవాదుల కదలికలను పోలీసులు గుర్తించారు. దీంతో ఉగ్రవాదులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు కూడా ఎదరు కాల్పులు జరిపారు. ఈ ఎన్కౌంటర్లో జైషే మహ్మద్ ముఠాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. మృతులు ఆసిఫ్ అహ్మద్ షేక్, అమీర్ నజీర్ వని, యావర్ అహ్మద్ భట్గా గుర్తించారు. పహల్గాం ఉగ్రదాడిలో వీరి హస్తం ఉందా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.జమ్ముకశ్మీర్లో ఎన్కౌంటర్ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి. మంగళవారం షోపియాన్ ప్రాంతంలోని జిన్పాథర్ కెల్లర్లో చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిని లష్కరే తయ్యిబాకు చెందిన ముఠా సభ్యులుగా గుర్తించారు. కశ్మీర్ లోయలో పలు దాడులకు పాల్పడినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి.

# ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారు

### -కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి ఆగ్రహం.



**టీ మీడియా,మే 15,హైద్రాబాద్ బ్యూరో** :తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగించారంటూ కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, మన ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. మిస్ వరల్డ్ పోటీదారులు బుధవారం రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మిస్ వరల్డ్ పోటీదారుల పాదాలను.. కొందరు మహిళలతో కడిగించడం పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారానికి ఇది నిదర్శనం అంటూ కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు.

రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరమని.. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగిందని.. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అంటూ కిషన్ రెడ్డి అన్నారు. 'అతిథి దేవో భవ' మన విధానం.. కానీ అతిథిని గౌరవించే క్రమంలో మన మహిళల ఆత్మగౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించడం క్షమార్హం కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్ రెడ్డి.. భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మిస్ వరల్డ్ పోటీ 72వ ఎడిషన్ %-% మిస్ వరల్డ్ 2025 మే 31, 2025న హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది. ఈ క్రమంలో.. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ తెలంగాణ ములుగు జిల్లాలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం అయిన 800 సంవత్సరాల పురాతన రామప్ప ఆలయాన్ని సందర్శించారు. అయితే.. ఈ పర్యటనలో తెలంగాణ ప్రభుత్వం స్థానిక మహిళలతో మిస్ వరల్డ్ పోటీదారుల పాదాలను కడిగించింది.. ఇది వలసవాద యుగం మనస్తత్వాన్ని ప్రతిబింబించే అవమానకరమైన చర్య.. అంటూ కిషన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. మిస్ వరల్డ్ వేదిక.. మన భారతీయ సంస్కృతిని %-% మన ఆతిథ్యాన్ని పోటీదారుల ముందు ప్రదర్శించడానికి ఒక సరైన అవకాశాన్ని ఇచ్చింది.. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ అవకాశాన్ని వృథా చేసింది. ఇది మన మహిళల ఆత్మగౌరవాన్ని దిగజార్చింది, భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తుంది.. అంటూ కిసన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

### నష్టం పూడ్చకపోతే

# సీఎస్ జైలుకెళ్లాల్సిందే..

### కంచ గచ్చబౌలి భూముల వ్యవహారంలో సుప్రీం



**టిమీడియా, మే16, ఢిల్లీ** : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించిన ధర్మాసనం హెచ్చరించింది. సీఎస్‌తో పాటు కార్యదర్శులు జైలుకుపోవాల్సి ఉంటుందని చెప్పింది.పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని.. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదేశించింది. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చెట్ల తొలగింపు పనులు చేపట్టారని మరోసారి ధర్మాసనం ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలు స్పష్టంగా చెప్పాలని ఆదేశించింది. కేంద్ర సాధికార సంస్థ నివేదికపై కౌంటర్ దాఖలుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. ఈ సందర్భంగా విజిల్ బోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని ప్రస్తావించిన న్యాయవాదులు కోర్టు ఎదుట ప్రస్తావించారు. కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేశామన్న న్యాయవాదులు తెలిపారు. అయితే, ఈ పిటిషన్‌తో కలిసి విచారించడం కుదరదని.. కేసులు కొట్టివేయాలన్న అప్లికేషన్స్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. అవసరమైతే మరో పిటిషన్ వేయాలని కోర్టు సూచించింది. కంచగచ్చబౌలి భూముల వ్యవహారంపై విచారణను జులై 23వ తేదీకి వాయిదా వేసింది.హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.



## న్యాయవాది అకాల మృతికి సంతాపం

**టిమీడియా, మే16, భువనగిరి:** న్యాయవాది పొన్నం వేణుమాధవ్ అకాల మృతికి యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ తరపున సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని జిల్లా ప్రిన్సిపల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జయరాజు, డిఎల్ఎస్ కార్యదర్శి మాధవి లత, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషారాణి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ హాల్లో పొన్నం వేణుమాధవ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా వేణుమాధవ్ గారు న్యాయవాది వృత్తిలో ఉంటు అనేకమంది పేదలకు, వివిధ వర్గాల ప్రజలకు చట్టపరంగా న్యాయం కోసం చాలా పెద్ద ఎత్తున కృషి చేశాడని అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో అకస్మాత్తుగా కుప్పకూలి హార్ట్ ఎటాక్ తో మరణించడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వం న్యాయవాది మృతికి స్పందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, బబ్బురి హరినాద్, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్. జంగారెడ్డి , చేగూరి ఐలయ్య , సిహెచ్. సిద్ధిరాములు , శారధ , నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

## నరసింహుని సేవలో పూజలు,
### -పోచంపల్లిలో నృత్యాలు

**యాదగిరిగుట్టను సందర్శించిన సుందరీమణులు**



**టి మీడియా, మే16,యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహ ఆలయాన్ని 10 మందితో కూడిన మిస్ వరల్డ్ పోటీదారుల బృందం సందర్శించింది. మరో 25 మంది బృందం భూదాన్ పోచంపల్లిలో పర్యటిస్తోంది. ఆలయానికి చేరుకున్న సందరీమణులు ముందుగా అతిథి గృహానికి వెళ్లారు. అక్కడ ప్రొజెక్టర్ ద్వారా వీడియో ప్రెజెంటేషన్?లో ఆలయ విశిష్టతను ఆలయ వైస్ చైర్మన్ కిషన్ రావు ప్రపంచ సుందరీ మణులకు వివరించారు. అనంతరం ఆలయ సందర్శనకు ఆలయంలోకి తీసుకెళ్లారు.తూర్పు మహాగోపురం వద్ద వేద పండితులు స్వాగతం పలుకగా త్రితల రాజగోపురం, ఆంజనేయస్వామి గుడి, ధ్వజస్తంభం ద్వారా ఆలయంలోకి ప్రవేశించారు. తర్వాత గర్భాలయంలో స్వామి వారి దర్శనంతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారులతో ఆశీర్వచనం తీసుకుని.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ శిల్పకళకు ముగ్ధులైన మోడల్స్ ఆలయ శిల్పకళా సంపద కనపడేలా ఫోటోలు దిగారు. తర్వాత అతిథి గృహానికి చేరుకుని తిరిగి హైదరాబాద్ వెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీఓ కృష్ణారెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.పోచంపల్లిలో సుందరీమణులు : భూదాన్ పోచంపల్లిలో మిస్ వరల్డ్ పోటీదారులు పర్యటిస్తున్నారు. సంప్రదాయ నృత్యాలతో సుందరీమణులకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆఫ్రికా దేశాలకు చెందిన 25 మంది సుందరీమణులు పోచంపల్లి పర్యటనలో ఉన్నారు. అక్కడ చేనేత మగ్గాలను విదేశీ భామలు పరిశీలించారు. డోలు వాయించి సుందరీమణులు అందరీ దృష్టిని ఆకట్టుకున్నారు. అనంతరం మెహందీపెట్టించుకున్నారు. రాత్రి8గంటల30 నిమిషాలవరకు పోచంపల్లిలో సుందరీమణుల పర్యటిస్తారు.పోచంపల్లిలో సందడి : పోచంపల్లికి చేరుకున్న అనంతరం ముద్దుగుమ్మలు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఇక్కత్ చీరల ప్రత్యేకత, తయారీ, రాట్నంతో నూలు వడికే విధానాన్ని పరిశీలించారు. డప్పు, కిన్నెరలను స్వయంగా వాయిస్తూ పలువురు ముద్దుగుమ్మలు నృత్యం చేశారు. తమ చేతులపై మెహందీ వేయించుకుని మురిసిపోయారు. కొందరు స్వయంగా చీరలను నేసి సంబరపడ్డారు. డోలు వాయించి గోరింటాకు పెట్టుకొని ముచ్చట తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## రాజవొమ్మంగిలో కుండపోత వర్షం

**టి మీడియా, మే16,%-%రాజవొమ్మంగి (అల్లూరి) :** ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలంలో గురువారం మధ్యాహ్నం వర్ష బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమై నల్ల మబ్బులు కమ్ముకొని, ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. కుండపూత వర్షానికి జడ్డంగి దూసరపాము తదితర ప్రాంతాల రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉష్ణతాపానికి విలవిలలాడుతున్న మన్యవాసులు గురువారం కురిసిన భారీ వర్షానికి ఉపశమనం పొందారు. ఈదురుగాలులకు రంపచోడవరం ఏజన్సీ లో పలుచోట్ల చెట్టు కొమ్మలు విరిగి విద్యుత్ లైన్ల పై పడటంతో గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# లండన్‌లో మేయర్‌గా మన 'రైతు బిడ్డ

### - ఉన్నత చదువుల కోసం

**టిమీడియా, మే16, మీర్జాపూర్** : ఉత్తర్‌ప్రదేశ్‌లోని రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి లండన్‌లో ఓ నగరానికి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఉన్నత చదువుల కోసం వెళ్లిన ఆయనకు అధికార హోదా దక్కడం పట్ల కుటుంబసభ్యులు ఆనందంలో మునిగిపోయారు. మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వీడియో చూసి హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే, మీర్జాపూర్ జిల్లాలోని బటేవ్రా గ్రామానికి చెందిన మున్నాలాల్ మిశ్రా కుమారుడు రాజ్‌కుమార్ మిశ్రా చండీగఢ్‌లో బీటెక్ పూర్తి చేశారు. ఐదు సంవత్సరాల క్రితం ఎంటెక్ చదవడానికి లండన్ వెళ్లారు. కంప్యూటర్ సైన్స్‌లో ఎంటెక్ పూర్తి చేసిన తర్వాత అక్కడే ఉద్యోగం చేస్తున్నారు. కొంతకాలం క్రితం ప్రతాప్‌గఢ్‌కు చెందిన అభిషేక్తా మిశ్రాను వివాహం చేసుకున్నారు. ఆమె కూడా ఇంజనీర్‌గా వర్క్ చేస్తున్నారు. దీంతో కుటుంబంతో రాజ్‌కుమార్ లండన్‌లో స్థిరపడ్డారు. చాలా సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటుండడం వల్ల ఆయనకు లండన్ పౌరసత్వం లభించింది. దీంతో రెండు నెలల క్రితం లేబర్ పార్టీలో చేరారు. ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు.



ఆ తర్వాత బేలిగ్‌బౌరి నగర మేయర్‌గా గెలిచారు.

**మేం ఊహించనేలేదు**

తమ కుమారుడు మేయర్‌గా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని మున్నాలాల్ తెలిపారు. రోజూ తమతో మామూలుగా మాట్లాడుతాడని, కానీ నేడు ఓ మేయర్‌గా ఎన్నికై తమతో సంభాషించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. తమ కుటుంబమంతా హ్యాపీగా ఉందన్నారు. రాజ్‌కుమార్‌కు ఆయన సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**సోదరులు కూడా ఉన్నత పదవుల్లోనే!**

రాజ్‌కుమార్ మిశ్రా తండ్రి మున్నాలాల్ మిశ్రా ఒక రైతు. తల్లి చంద్రకళి మిశ్రా గృహిణి. మున్నాలాల్?కు పది మంది సంతానం. అందులో రాజ్?కుమార్ మిశ్రా ఆరో వ్యక్తి. రాజ్‌కుమార్ అన్నయ్యలు కిషోర్ మిశ్రా, సునీల్ కుమార్ మిశ్రా న్యాయవాదులు. మిగతా సోదరులు రమేశ్ కుమార్ మిశ్రా పాఠశాల ప్రిన్సిపాల్‌గా, విపిన్ కుమార్ మిశ్రా వ్యవసాయంలో మాస్టర్ ట్రైనర్‌గా, శివ్‌జీ మిశ్రా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. రాజ్ కుమార్ తమ్ముడు పవన్ కుమార్ మిశ్రా ఒక రైతు కాగా, మరొకరు సర్వేష్ కుమార్ మిశ్రా ఒక వైద్యుడిగా సేవలందిస్తున్నారు. సోదరి అనితా కుమార్ మిశ్రాను వివాహం చేసుకుని ముంబయిలో స్థిరపడ్డారు.





## ఈడీకి చిక్కిన మరో మేతగాడు

### -టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ వైఎస్ రెడ్డి
### -లెక్కకే రోజులు పడుతుందంట

**టి మీడియా, మే16,ముంబై :** మొన్నటికి మొన్న హైదరాబాద్ ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ కమీషన్ కహానీ మరువకముందే ఇప్పుడు ఇంకో ఘనుడు ఈడీకి చిక్కాడు. ఇక ఆయనగారి కమీషన్ కథా చిత్రాన్ని చూసి ఈడీ అధికారులే షేక్ అవుతున్నారు. ఆయన నివాసాల్లో దొరికిన సొమ్మును చూసి బ్యాంకుల్లో ఏమైనా సోదాలు చేస్తున్నామా అని అవాక్కవుతున్నారు. అంతలా పోగేశాడు ఆ అవినీతి అనకొండ.పేరు వైఎస్ రెడ్డి. ముంబై టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలు వెలగబెడుతున్నాడు. పని మీద ఆసక్తి తక్కువకమీషన్ మీదే ఫోకస్ ఎక్కువ! చెయ్యి తడిస్తేనే.. ఫైల్ కదులుతుంది..! మరి ఈయనగారి చెయ్యి అట్లాంటి ఇట్లాంటి చెయ్యి కాదు వెరీ కాస్ట్లీ చెయ్యి. దీంతో పని జరగాలంటే కాస్ట్‌లీగానే సమర్పించుకోవాలి. లక్షల్లో కమీషన్లు చెల్లించాలి. వీలైతే విల్లాలు ఇచ్చుకోవాలి. ఫారిన్ ట్రిప్పులకు పంపించాలి. పని మరీ పెద్దదైతే మీరు స్క్రీన్ మీద చూస్తున్నట్లు బంగారం బిస్కెట్లు కూడా సమర్పించుకోవాల్సి ఉంటుంది.అవినీతికి ఆకలెక్కువ అని విన్నాం కానీ.. ఈ రేంజ్ ఆకలి ఉంటుందని మాత్రం ముంబై టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ వైఎస్ రెడ్డిని చూస్తేనే అర్థమవుతుంది..! కోట్లల్లో డబ్బు, డైమండ్లు, బంగారాన్ని చూస్తుంటే ఈడీ అధికారులే షేక్ అవుతున్నారు. వైఎస్ రెడ్డి పని మీద కంటే కమీషన్ మీదే ఎక్కువ ఫోకస్ పెట్టాడు. చెయ్యి తడిస్తేనే.. ఫైల్ ముందుకు పంపాడు. మరి ఈయనగారి చెయ్యి అట్లాంటి ఇట్లాంటి చెయ్యి కాదు వెరీ కాస్ట్లీ చెయ్యి. దీంతో పని జరగాలంటే కాస్ట్‌లీగానే సమర్పించుకోవాలి. లక్షల్లో కమీషన్లు చెల్లించాలి. వీలైతే విల్లాలు ఇచ్చుకోవాలి. ఫారిన్ ట్రిప్పులకు పంపించాలి. పని మరీ పెద్దదైతే బంగారం బిస్కెట్లు కూడా సమర్పించుకోవాల్సి ఉంటుంది.వైఎస్ రెడ్డి.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడా..! లేక బ్యాంకులు కొల్లగొడుతున్నాడా అన్న డౌట్ వస్తోంది ఇతగాడి కమీషన్ కహానీ చూసి. ఈడీ అధికారులు హైదరాబాద్ సహా 12 చోట్ల సోదాలు చేస్తే.. లెక్కపెట్టడానికే రోజులు పట్టేంత సొమ్ము బయటపడింది. ప్రస్తుతానికి 23 కోట్ల విలువైన డైమండ్స్, 9 కోట్లకు పైగా నగదు, 8 కోట్ల విలువైన బంగారాన్ని అధికారులు గుర్తించారు. ఇంకా సోదాలు కొనసాగుతూనే ఉన్నాయి%ొ% మరా సోదాలు ముగిస్తే కాలిక్యులేటర్‌లో పట్టనంత సొమ్ము దొరికినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు అధికారులు.మొత్తంగా.. వైఎస్‌రెడ్డి అవినీతి లీల ఇప్పుడు యావత్ సివిల్ సర్వెంట్లకే మచ్చ తెస్తోంది.

## బస్టాండ్‌లో రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్



**టి మీడియా, మే16,విజయవాడ :** విజయవాడ బస్టాండ్‌లో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. శ్రీశైలం పవర్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సెక్రటరీ కృష్ణారావుపై విచక్షణారహితంగా ఆ గ్యాంగ్ దాడికి పాల్పడ్డారు. గురువారం ఉదయం శ్రీశైలం నుంచి విజయవాడ విద్యుత్ సౌదాకు విధి నిర్వహణపై వచ్చిన కృష్ణారావుపై గంజాయి బ్యాచ్ పిడిగుద్దులతో దాడి చేసి అక్కడి నుండి పారిపోయారు. వీరి నుంచి తప్పించుకుని ప్రాణాలు దక్కించుకున్న కృష్ణారావు అక్కడి నుంచి బస్టాండ్‌లోకి పరుగులు తీశారు. అనంతరం కొండపల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. కృష్ణారావు బస్ దిగి వస్తుండగా సిటీ బస్ టెర్మినల్ దగ్గర ఈ ఘటన జరిగింది. అయితే దాడి చేసిన వారు ఎవరో తనకు తెలియదని, నగదు, వస్తువులు ఏవీ అడగలేదని కేవలం దాడి చేసి పారిపోయారని చెప్పారు. బాధితుడు కృష్ణారావు మాట్లాడుతూ %ొ% 'బస్టాండ్ నుంచి ఆటో కోసం వచ్చాను. వెనక నుంచి ఇద్దరు వ్యక్తులు వచ్చి నన్ను బాగా కొట్టారు. చంపేయబోయారు. వాళ్లు ఎవరో నాకు తెలీదు. ఎందుకు కొట్టారో కూడా తెలియదు. డబ్బులు ఏమీ అడగలేదు. సైలెంట్‌గా వచ్చి బాగా కొట్టి వెళ్లిపోయారు. వాళ్లు బాగా మత్తులో ఉన్నట్టున్నారు. మొహంపై దెబ్బలు తగిలాయి. గుండెలపై తన్నారు. వారిని నుంచి తప్పించుకుని పారిపోయారు. దాడి జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేరు' అని వివరించారు.

## కొనుగోలు కేంద్రాల్లో చిరిగిన గన్ని సంచులు

### ఆందోళనలో రైతులు



**టి మీడియా, మే16,మల్హర్ రావు :** మండలంలోని రుద్రారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు ఆయా కొనుగోలు కేంద్రాల్లో పాతవి, చిరిగిన గన్ని సంచులు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం వాటి ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుంది. ఈఏడాది కూడా అదే తరహాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తోంది. కానీ చిరిగిన గన్ని సంచులు రావడంతో ధాన్యం 35 కిలోల నుంచి 38 కిలోల వరకు మాత్రమే తూకం వేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొను గోలు కేంద్రాలు ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తున్నది. ధాన్యం ఎక్కువ మొత్తంలో కేంద్రాలకు వస్తోంది. అందుకు తగ్గట్టుగా గన్నీ బ్యాగులు మాత్రం సరఫరా చేయడం లేదనే ఆరోపణలున్నాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం నుంచి సెంటర్లకు వాడిన బ్యాగులనే పంపిణీ చేస్తున్నారు. వాటిలో సగానికి పైగా పనికిరాని, చిరిగిన బ్యాగులే ఉంటున్నాయని రైతులు వాపోతున్నారు. 13 కేంద్రాల్లో ఇప్పటికి 24 విడతలుగా 1,01,150 లక్షల గన్ని సంచులు సరఫరా కాగా అందులో దాదాపు 1200 వరకు పనికి రాని చిరిగిన గన్ని సంచులు వచ్చినట్లుగా అధికారుల లెక్కలు చెబుతున్నాయి. పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఒక లక్ష క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయాలనే లక్ష్యం ఉంది. ఇప్పటికి 32,536 క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేశారు. అకాల వర్షంతో ధాన్యం తడవకుండా 132 టార్పాలిన్ కవర్లు మాత్రమే పంపిణీ చేశారు.